జమ్మలమడుగు నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్ స్టీలు ప్లాంటు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రోజు మూడేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లు కాదు.. నాలుగేళ్లు దాటినా స్టీలుప్లాంటు నిర్మాణం మాటలకే పరిమితమయింది. దీనిపై జమ్మలమడుగు జనాల్లోనే కాదు వైసీపీ కార్యకర్తల్లోనూ అసంతృప్తి ఉంది. ఇక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గాలకు పొసగడం లేదు. దీనికి తోడు నియోజకవర్గంలో మరో ముఖ్య నేత అంబటి క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యేపై గుర్రుగా ఉన్నారు. ఇటీవల నియోజకవర్గానికి చెందిన 20 మంది వైసీపీ నేతలు సమావేశమై ఈసారి సుధీర్‌రెడ్డికి టికెట్ ఇస్తే పార్టీ వీడాలని నిర్ణయించుకున్నారని సమాచారం. దీంతో వైసీపీలో కోల్డ్‌వార్ సాగుతోందని ఆ పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి.

జమ్మలమడుగు వైసీపీలో కోల్డ్‌వార్

- ఎమ్మెల్యేపై రగిలిపోతున్న అసమ్మతివర్గం
- వ్యవసాయ మాజీ సలహాదారుతో అసంతృప్తి నేతల సమావేశం
- సుధీర్‌కే మళ్లీ టికెట్ ఇస్తే.. కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయం?
- సైకిలెక్కేందుకు సిద్ధమవుతున్న కొందరు వైసీపీ నేతలు
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయుల మధ్య విభేదాలు
- గరం గరం జమ్మలమడుగు వైసీపీ రాజకీయం



(కడప-ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబానికి పులివెందుల తరువాత జమ్మలమడుగుపై పట్టు ఉంది. దివంగత రాజశేఖర్‌రెడ్డి అక్కడ డాక్టర్‌గా పనిచేశారు. వైఎస్ జగన్ అక్కడే జన్మించారు. దీంతో జమ్మలమడుగు ప్రజలు వైఎస్ కుటుంబాన్ని ఆదరిస్తున్నారు. 2004 నుంచి అక్కడ కాంగ్రెస్, వైసీపీ గెలుస్తూ వస్తున్నాయి. అయితే సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత అక్కడ కూడా మార్పులు కనిపిస్తున్నట్లు చెప్పుకొస్తారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మధ్య సఖ్యత లేదంటారు. ఇరువర్గాల మధ్య ఆ గ్యాప్ అలాగే ఉందంటారు. ప్రభుత్వం అధికారంలో ఉండడంతో క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు తప్పనిసరై ఇప్పటిదాకా మౌనంగా ఉన్నారు. ఇలాంటి వారంతా ఇప్పుడు పక్కచూపులు చూస్తున్నారు.

ఎమ్మెల్యేపై అంబటి కినుక

వైఎస్ కుటుంబానికి వీరవిధేయుడుగా ఉంటున్న ఎర్రగుంట్ల మండలం తిప్పలూరుకు చెందిన వ్యవసాయ శాఖ మాజీ సలహాదారు అంబటి క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై రగిలిపోతున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. అంబటి క్రిష్ణారెడ్డి 1980 నుంచి వైఎస్ కుటుంబం వెంట నడుస్తున్నారు. తన ఇంట్లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని పెట్టుకున్నారు. 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన అనుచరుడు రవిని ఎర్రగుంట్ల నుంచి జడ్పీటీసీగా గెలిపించుకుని జిల్లా పరిషత్ చైర్మన్‌ను చేశారు. జగన్ సీఎం అయిన తరువాత ఆయనకు కేబినెట్ పదవి కట్టబెట్టారు. ఆయన పదవీకాలం ఏడాదిన్నర క్రితం ముగిసింది. వివిధ కార్పొరేషన్ల చైర్మన్ పదవుల కాలపరిమితి పూర్తయిన తరువాత చాలామందివి రెన్యువల్ చేశారు. అయితే తన పదవిని రెన్యువల్ చేయకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారని అంబటి క్రిష్ణారెడ్డి భావిస్తున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. పదవి రెన్యువల్ చేయకపోవడంతో దాదాపు ఏడాదిన్నరగా వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

సుధీర్‌రెడ్డికి మళ్లీ టికెట్ ఇస్తే..

సీఎం జగన్ సోదరి షర్మిల ఇటీవలే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లాలో వైసీపీ అసంతృప్తులకు ఇదొక టానిక్‌గా కనిపిస్తోంది. ప్రయార్టీ, అవకాశం ఉంటే టీడీపీలో చేరడం లేదంటే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేపై అసంతృప్తితో రగిలిపోతున్న అంబటి క్రిష్ణారెడ్డి కూడా సుధీర్‌రెడ్డికి తిరిగి వైసీపీలో టికెట్ ఇస్తే పార్టీ వీడాలని డిసైడ్ అయినట్లు చెబుతారు. ఇటీవలే ఎర్రగుంట్ల, కొండాపురం, జమ్మలమడుగు, ముద్దనూరు ప్రాంతానికి చెందిన 20 మంది వైసీపీ కీలక నేతలు మీటింగ్ పెట్టుకున్నారని సమాచారం. వీరంతా సుధీర్‌రెడ్డికి టికెట్ ఇస్తే పార్టీ వీడాలని నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. ఇప్పుడీ వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది.

టీడీపీలో చేరేందుకు..

ఇప్పటికే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గాలకు పొసగడం లేదు. క్షేత్ర స్థాయిలో కూడా ఈ గ్యాప్ చాలా ఉంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర పెద్దముడియం మండలంలో జరిగిన సమయంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అనుచరులు పాల్గొన్నారు. రామసుబ్బారెడ్డి కుటుంబం టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంది. ఆయన వర్గీయుల్లో చాలా వరకు టీడీపీ అభిమానులే. విధిలేని పరిస్థితుల్లో రామసుబ్బారెడ్డి వెంట నడిచారు. వీరంతా ఇప్పుడు టీడీపీ వైపు చూస్తున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వైసీపీ, రామసుబ్బారెడ్డి వర్గీయులకు పొసగడంలేదు. కొన్ని చోట్ల వారు ప్రత్యర్థులుగా చూస్తున్నారంటారు. గండికోట ముంపు పరిహారంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేసినందుకు కొండాపురం మండలంలో రామసుబ్బారెడ్డి వర్గీయుడిని హత్య చేశారు. ఎర్రగుంట్లకు చెందిన మరో నేత గంగవరం శేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్నారు. ఆయన టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెబుతారు. ఇక మాజీ ఎంపీపీ అల్లె ప్రభావతి సైతం కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.

వైసీపీలో ఆందోళన..

అంబటి క్రిష్ణారెడ్డి నేతృత్వంలో 20 మంది కీలక నేతలు ఇటీవల మీటింగ్ పెట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇంకా మూడేళ్ల పదవి ఉండగానే వైసీపీ నేత ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య టీడీపీ గూటికి చేరారు. జగన్ చెల్లి షర్మిల కాంగ్రెస్‌లో చేరారు. సొంత జిల్లాలో జగన్‌కు ఇది ఝలక్ అంటారు. ఈ నేపథ్యంలో జమ్మలమడుగులో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గ్రూప్ కట్టిన వైఎస్ హార్డ్‌కోర్ ఫ్యాన్స్ కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవడం వైసీపీ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

సమ్మె చేయరాదంటూ ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా ప్రతులను వేంపల్లె, మైదుకూరులలో దహనం చేస్తున్న అంగన్వాడీలు





కార్మికులపై కనికరం లేదా?

- జగన్‌కు కనీసం చీమకుట్టినట్లు కూడా లేదు
- అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికుల ఆవేదన
- కొనసాగుతున్న సమ్మె
- నల్లబెలూన్లు, జీవో ప్రతులు దహనం చేస్తూ అంగన్వాడీల నిరసన

కడప, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలంటూ రోడ్డెక్కి రోజులతరబడి ఆందోళనలు చేస్తున్నా కార్మికులపై ఈ ప్రభుత్వానికి కనికరం లేదని, సీఎం జగన్‌కు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్మికులు 28 రోజులుగా, మున్సిపల్ కార్మికులు 14 రోజులుగా సమ్మెలో ఉన్నారు. సమాన పనికి సమాన వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీచ ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ వీరు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించడంలేదు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించినా కార్మికులు మాత్రం సమ్మె ఉధృతం చేస్తున్నారు.

సోమవారం జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు ఆందోళనలు కొనసాగించారు. కడప కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. జమ్మలమడుగులో చేతులకు సంకెళ్లు వేసుకుని సీఎం జగన్ డౌన్ డౌన్.. ఇదేం రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఎర్రగుంట్లలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా దీక్షలు కొనసాగించారు. బద్వేలు, పోరుమామిళ్లలో నల్లబెలూన్లు ఎగరవేసి నిరసన తెలిపారు. చాపాడులో ధర్నా కొనసాగించారు. సమ్మె చేయరాదంటూ ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా ప్రతులను మైదుకూరు, కొండాపురం, చాపాడు, వేంపల్లెలో దహనం చేశారు. ప్రొద్దుటూరులో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.

ఇక మున్సిపల్ కార్మికులు కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. మైదుకూరులోనూ ఆందోళన కొనసాగించారు.



కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

వైవీయూలో ముందస్తు సంబరాలు



వైవీయూలో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఉట్టి కొడుతున్న వీసీ చింతా సుధాకర్

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: వైవీయూలో సంక్రాంతి సోమవారం ముందస్తు సంబరాలు జరిపారు. గురుకుల ప్రాంగణం ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలరారగా, యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టడంలో పోటీ పడ్డారు. సంప్రదాయ కోలాటాలు, హరిదాసు సంకీర్తనలతో యూనివర్శిటీలో సంక్రాంతి సంబరాలు కన్నులపండువగా సాగాయి. డిపార్ట్‌మెంటు ఆఫ్ కామర్స్ ప్రొఫెసరు విజయభారతి, కంప్లైంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలకు వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి ప్రీతికరమైన పండుగ అన్నారు. సంక్రాంతి నాటికి రైతులు పండించే ధాన్యాలు ఇంటికి చేరుతాయన్నారు. అందుకు కృతజ్ఞతగా రైతులు, సంక్రాంతి కనుమ పండుగలు జరుపుకుంటారని తెలిపారు. ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో వీసీ పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలి

- స్పందనలో జేసీ గణేశ్ కుమార్



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ

కడప(కలెక్టరేట్), జనవరి 8: స్పందన కార్యక్రమంలో అర్జీలు సమర్పించే బాధితుల సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ గణేశ్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజాఫిర్యాదుల స్వీకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీతో పాటు జిల్లా అధికారులు యదుభూషణ్ రెడ్డి, శ్రీలక్ష్మి, ప్రత్యూష హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సభ ప్రారంభం కాగానే వెనుతిరిగిన జనం



ప్లీజ్ ప్లీజ్.. ఆగండి

- ప్రజలను బతిమాలిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామి
- అయినా ఆగని జనం
- బద్వేలులో తుస్సుమన్న వైసీపీ బస్సు యాత్ర
- బహిరంగ సభలో ఖాళీకుర్చీలే ఎక్కువ



బద్వేలు, జనవరి 8: ప్లీజ్ ప్లీజ్.. ఒక్క నిమిషం ఆగండి.. చెప్పేది వినండి అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి బతిమాలినా జనం పట్టించుకోలేదు. నేతల ప్రసంగాలు పూర్తికాకముందే సభనుంచి వెళ్లిపోవడంతో వైసీపీ ప్రజాప్రతినిధులు అవాక్కయ్యారు. సోమవారం బద్వేలులో వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర తుస్సుమంది. అధికార దర్పం ప్రయోగించినా ఫలితం లేకుండా పోయింది. గ్రామ గ్రామాన తిరిగి జనాలను పోగేసినా సభ ప్రారంభం కాగానే అంతా తిరిగి వెళ్లిపోయారు.

పాఠశాల ఎదుట బ్యారికేడ్లు

బద్వేలులో సోమవారం సామాజిక సాధికార బస్సు యాత్ర ఉంటే.. ఆదివారం రాత్రినుంచి పోరుమామిళ్ల రోడ్డును 24 గంటల పాటు మూసేయడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. బహిరంగ సభ పోలీసుస్టేషన్ దగ్గర ఏర్పాటు చేసి ఆదివారం నుంచి రాకపోకలు నిలిపేశారు. ఆర్టీసీ బస్సులను సైతం దారి మళ్లించారు. పోరుమామిళ్ల రహదారిలో ఉన్న ప్రభుత్వ జడ్పీ పాఠశాల రహదారికి అడ్డంగా బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. బ్యానర్లూ కట్టారు. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు, పాఠశాల వదిలాక ఇంటికి వచ్చేందుకు తీవ్ర అవస్థలు పడ్డారు.

అడుక్కున్నా ఉండని జనం

ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేశ్‌బాబు, మాజీఎంపీ బుద్దా రేణుక, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ ఇతర నేతలు ప్రసంగించిన అనంతరం డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ప్రసంగం కొనసాగించారు. అప్పటికే జనం లేక సభ వెలవెలబోయింది. ఆయన మాట్లాడే సమయానికి ఉన్న కొద్దిమంది జనం లేచి వెళ్లిపోతుండగా ప్లీజ్ ప్లీజ్ ఒక్క నిమిషం ఆగండి, చెప్పేది వినండి అని బతిమాలారు. అయినా జనం వెళ్లిపోయారు. కాగా.. వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు డ్వాక్రా మహిళలు కచ్చితంగా రావాలని రాకపోతే సంక్షేమ పథకాలు, లోన్లు కట్ అవుతాయని వలంటీర్ల ద్వారా బెదిరించి సభకు తరలించారని సమాచారం. ఇలా వచ్చిన వీరు సభ మొదలైన వెంటనే వెనుతిరగడం విశేషం.

రూ.300 నగదు, బిర్యానీ, క్వార్టర్

సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు జనాలను తరలించేందుకు అధికార పార్టీ నేతలు నానా పాట్లు పడ్డారు. ఆయా గ్రామాలనుంచి వార్డు ఇన్‌చార్జిలు ఒక్కొక్కరికి రూ.300 నగదు, బిర్యానీ పాకెట్, రెండు క్వార్టర్ల మందు పంచినట్లు సమాచారం. మందు, డబ్బులు తీసుకున్నవారు బిర్యానీ తినేసి సభ మధ్యలోనే వెళ్లిపోవడంతో అధికారపార్టీ నేతలు తలలు పట్టుకున్నారు.



వైసీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో నేతలు మాట్లాడటం పూర్తికాకముందే ఖాళీ అయిన కుర్చీలు

వేతనాలకోసం విద్యుత్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



వారం దాటినా వేతనాల్లేవు

- విద్యుత్ భవన్ ఎదుట ఉద్యోగుల నిరసన

కడప (చిన్నచౌకు), జనవరి 8: ప్రభుత్వం డిసెంబరు నెల జీతాలు ఇంకా ఇవ్వలేదని, జనవరి వచ్చి వారం దాటినా జీతాలు ఇవ్వకపోతే ఎలా అని విద్యుత్ ఉద్యోగులు ప్రశ్నించారు. తమ వేతనాల చెల్లింపులో కొనసాగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరుతూ సోమవారం విద్యుత్ శాఖలోని పలు యూనియన్లకు చెందిన ప్రతినిధులు సోమవారం కడప విద్యుత్ భవన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 8వతేదీ గడుస్తున్నప్పటికీ డిసెంబరు నెల వేతనం అందకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల వేతనాలు చెల్లించకపోతే కుటుబాలను ఎలా పోషించుకుంటారని, వివిధ అవసరాల నిమిత్తం బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాల కంతులను ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తమ వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో నిరసన కొనసాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుదర్శన్‌రెడ్డి శివశంకర్, చలపతి, సుబ్రమణ్యం, నాయబ్‌రసూల్, నాగసుబ్బయ్య సురేంద్రబాబు, శ్రీహరి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్థవంతమైన చర్చ సాగేనా..?

- ప్రజా సమస్యలకు పరిష్కారం చూపేనా...?
- నేడు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

కడప(రూరల్), జనవరి 8: జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాన్ని మంగళవారం జడ్పీ సమావేశ హాలులో నిర్వహిస్తున్నారు. ఇప్పటికి 6 సార్లు సమావేశాలు నిర్వహించినప్పటికీ ఏనాడూ ఆయా శాఖల పనినీరుపై అర్థవంతమైన చర్చ కొనసాగించలేదు. ఆయా కమిటీల చైర్మన్లు, సభ్యులు ఆడపాదడపా ప్రశ్నలతోనే సమావేశాన్ని సరిపుచ్చుతున్నారు. సమావేశాల పేరుతో ఖర్చులు మాత్రం తడిపి మోపెడవుతున్నాయి. ప్రణాళిక మరియు ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్య వైద్యసేవలు, నిర్మాణపు పనులు, స్త్రీ సంక్షేమం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘం సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలలో ఆయా శాఖల అధికారులతో సంఘ సభ్యులు (జడ్పీటీసీలు) సమావేశమై శాఖల పనితీరుపై చర్చించనున్నారు.

- జిల్లాలో ఖరీఫ్, రబీ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింది. అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టపరిహారం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అందడంలో జాప్యం జరుగుతోంది. కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో వాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు హల్‌చల్ చేస్తున్నాయి. గ్రామీణ రహదారులు పాడై ప్రయాణం నరకంగా ఉంటోంది. జిల్లాలోని ఆయా గ్రామాలలో కనీస శుభ్రత కనిపించడంలేదు. ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారాలే దర్శనమిస్తున్నాయి.
- వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన వైద్యసేవలు సక్రమంగా అందడంలేదు. పీహెచ్‌సీ కేంద్రాలలో మౌలిక వసతుల లేమి, సిబ్బంది కొరత వేధిస్తోంది. జేఎన్-1 వైరస్ వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో విషజ్వరాలు అలుముకుంటున్నాయి. ఆసుపత్రుల్లో తగిన మందుల్లేక నానాయాతనలు పడుతున్నారు.
- నిరుపేదల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీపథకం ద్వారా జిల్లాలో జరుగుతున్న పనుల్లో పురోగతి కనిపించడంలేదు. ఇదివరకు చేపట్టిన పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వసతి గృహాల పనితీరు సక్రమంగా లేదు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు.
- సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా జిల్లాలోని 15 ఐసీడీఎస్ ప్రాజెక్టుల ద్వారా గ్రామ స్థాయిలో నడుస్తున్న పలు అంగన్‌వాడీ భవనాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. వీటిలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు ఇతరత్రా సౌకర్యాలులేక అవస్థలు పడుతున్నారు. అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు సమ్మెలోకి వెళ్లడంతో అంగన్వాడీల నిర్వహణ పడకేసింది. పౌష్టికాహారం సక్రమంగా అందడంలేదు.
- అర్హులైన వారు అనేకమంది ఉన్నప్పటికి కొంతమందికి మాత్రమే పింఛన్లు అందుతున్నాయి. అధికారులు లబ్ధిదారులను గుర్తించడంలో జాప్యం చేస్తున్నారు.
- గ్రావెల్ తవ్వకాలపై అడ్డుఅదుపులేకుండా పోయింది. మట్టి మాఫియా అధికారులపై దాడులకు తెగబడుతోంది. వీటన్నింటిపై సమీక్ష నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉంది. కానీ ఈ దిశగా స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించకుండా మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. నేడు నిర్వహించే సమావేశమైనా పూర్తి స్థాయిలో జరిపి సమస్యలపై చర్చించి పరిష్కారం చూపుతారని ప్రజలు భావిస్తున్నారు.




జడ్పీ సమావేశ భవనం

పెన్నాలో జోరుగా ఇసుక దోపిడీ

- ఎన్నికల వేళ.. వైసీపీ నాయకుల దందా
- అక్రమంగా ఇసుక తరలింపు...అడ్డుకున్న గ్రామస్థులు
- రీచ్‌కు పర్మిషన్ ఉందంటూ బుకాయింపు
- లేదని తేల్చడంతో ఎక్స్‌కవేటర్ వదిలి పలాయనం

జమ్మలమడుగు, జనవరి 8: జమ్మలమడుగులో ఇసుక దందా పెట్రేగి పోతోంది. మండలంలోని దానవులపాడులో, గొరిగెనూరు, పి.సుగుమంచిపల్లె, మోరగుడి, అంబవరం, పొన్నతోట, గూడెం చెరువు, కన్నెలూరు, ముద్దనూరు రోడ్డులోని పెన్నానది వంతెన వద్ద నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అరికట్టాల్సిన రెవెన్యూ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది పట్టించుకోవడం లేదని విమర్శలు


ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్న దృశ్యం



ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ పేరుతో ఉన్న బిల్లు బుక్కు

వినబడుతున్నాయి. వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుంటే స్థానిక పోలీసులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శలు వినబడుతున్నాయి. ఎన్నికల వేళ అన్ని ప్రాంతాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు కొందరు కాంట్రాక్టర్లతో ఇసుక దోపిడీకి తెరలేపి.. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమ ఇసుక దందా సాగిస్తున్నారు. దానవులపాడు పెన్నానదిలో ఆదివారం రాత్రి నుంచి ఎక్స్‌కవేటర్లతో ట్రాక్టర్లకు లోడు చేసి ఇసుకను తరలిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం


పెన్నానదిలో ఇసుక తరలించడంతో పెద్ద గోతులు ఏర్పడిన దృశ్యం

సమీప గ్రామ ప్రజలు దానవులపాడు పెన్నానదిలో ఇసుకను తరలించే వారిని అడ్డుకున్నారు. గ్రామానికి నీటి సౌకర్యం బోర్ల వద్ద, రైతుల పంట పొలాల దగ్గర పెన్నానదిలో ఇప్పటికే ఇసుక ఖాళీ చేశారని, ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని గ్రామస్థులు చెప్పడంతో.. రీచ్‌కు పర్మిషన్ ఉందంటూ.. ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ పేరుతో బిల్లు బుక్కు చూపించి గ్రామస్థులనే దబాయించారు. దీంతో జమ్మలమడుగు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి ఇసుక తరలింపునకు ఎక్కడైనా అనుమతులు ఉన్నాయా అని అడిగితే.. ఎక్కడా అనుమతులు లేవని తహసీల్దార్ గుర్రప్ప చెప్పడంతో వారిపై ప్రజలు తిరగబడ్డారు. దీంతో పెన్నానదిలో ఇసుక తరలిచేందుకు గుడి సె వేసిన ప్రతినిధులు ఒక ఎక్స్‌కవేటర్‌ను పెన్నానదిలోనే వదిలేసి.. తాము ఆర్డీవో వద్ద నుంచి కానీ.. జిల్లా అధికారుల వద్ద నుంచి అనుమతి తీసుకుని వస్తామని వెళ్లిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. రెవెన్యూ అధికారులు, సెబ్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసు కాసురులకు ఇష్టారాజ్యంగా మారిందని, అక్కడున్న ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యాసంవత్సరం నష్టపోకుండా
బీఈడీ కౌన్సెలింగ్ నిర్వహించాలి


వైస్‌చాన్సలర్‌కు వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ నాయకులు

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా బీఈడీ కౌన్సెలింగ్ నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ డిమాం డ్ చేశారు. వైవీయూ వైస్ చాన్సలర్ ఛాంబరులో వీసీ చింతా సుధాకర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఈడీ అర్హత పరీక్ష రాసి ఆరు నెలలవుతున్నా ఇంత వరకు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించలేదని, ఇదే అదనుగా భావించి ఉమ్మడి కడప జిల్లాలో బీఈడీ ప్రైవేటు కళాశలల యాజామాన్యాలు కౌన్సెలింగ్ పూర్తికాకుండానే ఇష్టానుసారంగా మేనేజ్‌మెంటు సీట్లు భర్తీ చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి విద్యార్థులు నష్టపోకుండా కౌన్సెలింగ్ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

సౌత్ ఇండియా వాలీబాల్ జట్టుకు కార్తీక్‌రెడ్డి ఎంపిక


సౌత్ ఇండియా టీమ్‌కు ఎంపికైన విద్యార్థులతో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి

సింహాద్రిపురం, జనవరి 8: సౌత్ ఇండియా వాలీబాల్ జట్టుకు సింహాద్రిపురం పాలిటెక్నిక్ కళాశాల సెకండ్ ఇయర్ కంప్యూటర్స్ బ్రాంచ్ విద్యార్థి కార్తీకొరెడ్డి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తాతాజీ తెలిపారు. అలాగే థర్డ్ ఇయర్ కంప్యూటర్స్ బ్రాంచ్ విద్యార్థి మణికంట ట్రిపుల్ జంప్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ నెల నాల్గవ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్లో సింహాద్రిపురం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి ఐఏఎస్ హాజరయ్యారన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి 13 జిల్లాల నుంచి 1500 మంది పైగా బాల,బాలికలు పాల్గొనడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు మార్చి నెలలో బెంగుళూరులో జరగబోయే సౌత్ ఇండియా పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌కు అర్హత సాధించినట్లు ఇన్‌చార్జ్ పీడీసీ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

పేద పిల్లలకు బట్టల పంపిణీ అభినందనీయం


విద్యార్థులకు బట్టలు పంపిణీ చేస్తున్న డీఈవో శ్రీరామ్‌పురుషోత్తం

రాయచోటిటౌన్, జనవరి 8: ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అయ్యప్ప సేవా సొసైటీ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. సోమవారం రాయచోటి పట్టణ పరిధిలోని సుద్దలవాండ్లపల్లె రోడ్డులో గల అయ్యప్పస్వామి ఆలయం వద్ద రాయచోటి నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 260 మంది పేద విద్యార్థులకు అయ్యప్ప సేవాసొసైటీ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి డీఈవోతో పాటు జిల్లా అగ్నిమాపకశాఖ అధి కారి అనిల్‌కుమార్, పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, ఎంఈవో బాలాజీనాయక్‌లు హాజరయ్యారు. అయ్యప్ప సేవా సొసైటీ అధ్యక్షుడు బసిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

నేడు వైవీయూలో పుట్టగొడుగుల సాగుపై వర్క్‌షాపు

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: కడప వైవీయు బయోటెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో పుట్టగొడుగల సాగుపై ఒకరోజు వర్క్‌షాపు మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ విభాగాధిపతి కన్వీనరు ప్రొఫెసరు చంద్రమతి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ హాజరై ప్రారంభిస్తారన్నారు. ఈ వర్క్‌షాపులో పుట్టగొడుగుల పెంపకం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే నిరుద్యోగ మహిళ, యువత తమ పేర్లను నమోదు చేసుకుని వర్క్‌షాపునకు హాజరు కావచ్చని తెలిపారు.

ఆటోను ఢీ కొన్న లారీ.. ఒకరు మృతి



బసిరెడ్డి మృతదేహం, బసిరెడ్డి (ఫైల్ ఫొటో)

మైదుకూరు, జనవరి 8: ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందగా.. మరొకరు గాయపడిన సంఘటన సోమవారం సాయంత్రం మైదుకూరు లోని ప్రొద్దుటూరు రోడ్డు బైపాస్ వద్ద జరిగింది. స్థానిక మూలబాటకు చెందిన బండి కుంటమ్మగారి బసిరెడ్డి (58) ఆటో నడుపుతూ జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలో మైదుకూరు వైపునకు వస్తూ పెట్రోల్ పోపించుకునేందుకు వస్తున్న క్రమంలో ప్రొద్దుటూరు వైపునకు వెళుతున్న లారీ ఢీకొంది. దీంతో బసిరెడ్డి మృతి చెందగా, ఆటోలో ఉన్న గుంత చీపాడుకు చెందిన ఓబన్నకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి


మధు (ఫైల్ ఫొటో)

సీకేదిన్నె, జనవరి 8: ఈతకు వెళ్లి న మధు (18) అనే యువకుడు మృతి చెందాడు. సీకే దిన్నె ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి వివరాల మేరకు.. కడప నగరం బాలాజీనగర్‌కు చెందిన బంతి పెద్దయ్య కుమారుడు బంతి మధు ఈనెల 5వ తేదీ తన స్నేహితుడు చరణ్, నరసింహలుతో కలిసి బుగ్గడ్యాంకు ఈతకు వెళుతున్నట్లు ఇంటి వద్ద నుంచి బయలుదేరాడు. అదే రోజు రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో అతని స్నేహితులను విచారించగా డ్యాంలో ఈతకు దిగి ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడని. కాపాడే ప్రయత్నం చేయగా వీలు పడలేదని తెలిపారు. దీంతో మరుసటి రోజు మృతుని నానమ్మ ఈశ్వరమ్మ డ్యాం పరిసర ప్రాంతాల్లో పరిశీలించినా ఎటువంటి ఆచూకీ తెలియలేదు. కాగా, డ్యాం గేటు దగ్గర 7వ తేదీ శవం నీటిపైకి తేలగా లష్కర్ నాగేంద్ర సమాచారం మేరకు ఈశ్వరమ్మను పిలిపించారు. మృతుడు తన మనువడని ఆమె గుర్తించడంతో శవాన్ని అప్పగించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

54 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

- వలంటీర్ అరెస్టు


బియ్యం సరఫరా చేస్తున్న వాహనం


వాలంటీర్ సంజీవరాయుడు

ప్రొద్దుటూరు, జనవరి 8: ప్రొద్దుటూరులో రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆగటం లేదు. బియ్యం మాఫియాను అరికట్టడంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విఫలం అవుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని దర్గానందు మున్సిపల్ పార్కు వద్ద రేషన్ బియ్యంను ఐచర్ వాహనంలో తరలిస్తుండగా ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీకి వచ్చిన సమాచారం మేరకు స్పెషల్ టీం నరసయ్య ఆధ్వర్యంలో రేషన్‌బియ్యం వాహనాన్ని పట్టుకున్నారు. ఇందులో 54 బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. ఈబియ్యం ఈశ్వర‌రెడ్డి నగర్‌కు చెందిన వలంటీర్ సంజీవరాయుడు ఆధ్వర్యంలో బయటి ప్రాంతానికి తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడయ్యింది. కాగా, వలంటీర్ సోములవారిపల్లెకు చెందిన అధికారపార్టీ ప్రజాప్రతినిధి ముఖ్య అనుచరుడు కావడంతో ఈ వ్యవహారం సాగిస్తున్నట్లు సమాచారం. రేషన్‌బియ్యం అక్రమ రవాణాలో వలంటీర్ సంజీవరాయుడుతో పాటు గురుశరత్, మునెయ్య అనే వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్ఐ సాయిప్రసాద్‌కు రేషన్ బియ్యాన్ని పోలీసులకు అప్పగించారు.

మోటర్ బైకు అదుపుతప్పి ఒకరు మృతి


మృతిచెందిన బాలుడు

పోరుమామిళ్ల, జనవరి 8: మండలంలోని కొండుగారిపల్లె సమీపంలో మోటార్ బైకు అదుపు తప్పడంతో బాలుడు (35) అనే వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి గాయాలయ్యాయి. ఎస్.వెంకటరామాపురం గ్రామానికి చెందిన బాలుడు సోమవారం రాత్రి పోరుమామిళ్ల నుంచి ఎస్.వెంకట రామాపురం గ్రామానికి వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. విష యం తెలుసుకున్న వెంటనే 108 సిబ్బంది పోరుమామిళ్ల ప్రభుత్వా సుపత్రికి తరలించారు. డాక్టర్లు అప్పటికే అతను మృతి చెందాడని ధ్రువీకరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

కడప(క్రైం), జనవరి 8: కడప నగరం బైపాస్ రోడ్డుపై ఎదురెదురుగా రెండు స్కూటర్లు ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. ఎస్ఐ నారాయణ వివరాల మేరకు... కడపకు చెందిన ఆనంద్ (42) భార్య, కుమార్తెతో ద్విచక్రవాహనంపై వస్తుండగా వేగంగా వచ్చిన మరో బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆనంద్ మృతి చెందగా భార్య, కుమార్తె, మరో స్కూటరిస్ట్ గాయపడ్డారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గొర్రెల పెంపకందారుల సంఘాల బలోపేతానికి చర్యలు



మాట్లాడుతున్న కేంద్ర సహకార శాఖ తెలంగాణ, ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్

కడప రూరల్, జనవరి 8: గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపడుతోందని కేంద్ర సహకారశాఖ తెలంగాణ, ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కడప నగరం ఊటుకూరులోని గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘ సమావేశహాలులో సోమవారం సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎక్కువగా నష్టాల్లో ఉన్న సహకార సంఘాలను లాభాల బాటలోకి తీసుకురావడానికి వీలుగా సహకార సంస్థలో సమర్థవంతమైన నాయకత్వాన్ని, నైపుణ్యత కలిగిన సిబ్బందిని పోత్సహించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పోటీ పూర్వక పరిస్థితుల్లో సంఘం ఆర్థిక స్వాలంబనకు పాలకవర్గం, సిబ్బంది కృషి అనివార్యమన్నారు. సభ్యుల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరుల అంచనాతో క్రమబద్ధమైన వ్యాపార ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. వ్యాపార అభివృద్ధికి, విస్తరణకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కాకపోవడానికి తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపోవడం ప్రధాన కారణమన్నారు. రికవరీలను పెంచుకోవాలన్నారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ అన్నెం నాగమల్లేశ్వరయ్య మాట్లాడుతూ ఎన్‌సీడీసీ ద్వారా వచ్చిన రూ. 88 కోట్ల నిధులను రాష్ట్రప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు రాబోతున్నాయని.. ఎన్నికల కోడ్ రాకమునుపే నిధులను మంజూరు చేసి సంఘాల ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్, ఆయా సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా లక్ష్యాన్ని అధిగమించాలి : జేసీ



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్

కడప(కలెక్టరేట్), జనవరి 8: గ్రామీణ స్థాయి నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రణాళికతో విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి ఆడుదాం ఆంధ్ర, హౌసింగ్, గడప గడపకు మన ప్రభుత్వం, ఏపీ మీసేవ సర్వీసెస్, ఆధార్ సీడింగ్ తదితర అంశాలపై కడప నగర కమిషనరు ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్‌గౌడ్‌లతో కలసి మండల అధికారులతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తితో పాటు మనసిక నైపుణ్యాన్ని పెంచేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ క్రీడా పోటీల్లో అన్ని వయసుల వారు పాల్గొన వచ్చన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన పోటీల వివరాలను ఆన్‌లైన్‌లో అప్ లోడు చేయని అధికారులపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు, భద్రతా ఏర్పాట్ల వరకు సిద్ధం చేయాలన్నారు అంతేకాకుండా ఏపీ సర్వీసెస్, ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను సంతృప్తి స్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పేదలందరికీ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, హౌసింగ్, డీఆర్‌డీఏ, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు కృష్ణయ్య, ఆనంద్ నాయక్, యదుభూషణ రెడ్డి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ బాలాంజనేయులు తదిర అధికారులు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో
బురిడీకొట్టించిన గోల్డ్ అప్రైజర్ అరెస్టు

- ఆరుగురి పేర ఫేక్‌గోల్డ్‌లోన్‌తో రూ.3.17 కోట్ల స్వాహా
- అప్రైజర్‌తో పాటు ఆరుగురిపై కేసు నమోదు


నిందితుల అరెస్టు చూపుతున్న టూటౌన్ సీఐ ఇబ్రహీం

ప్రొద్దుటూరు, జనవరి 8: స్టేట్ బ్యాంకులో నకిలీ బంగారం పెట్టించి బ్యాంకు అధికారులను మోసం చేసి రూ.3.17 కోట్ల రుణం స్వాహాచేసిన గోల్డ్ అప్రైజర్ పుల్లగూర చంద్రమోహన్‌తో సహా రుణం పొందిన ఆరుగురు ఖాతాదారులను ప్రొద్దుటూరు టూటౌన్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ప్రొద్దుటూరు పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ శివాలయం బ్రాంచ్‌లో జరిగిన ఈ నేరంపై స్టేట్ బాంకు రీజనల్ మేనేజర్ బీఎంవీఎల్ నారాయణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు గత ఏడాది నవంబరు 6న కేసు నమోదు చేశారు. ఇందులో స్టేట్ బ్యాంకు గోల్డ్ అప్రైజర్ పుల్లగూర చంద్రమోహన్‌తో పాటు ప్రొద్దుటూరు టౌన్‌కు చెందిన పప్పు చలపతి, అవ్వారు నాగశ్రీనివాసులు, అచ్యుత గురుస్వామి, కడపకు చెందిన అవ్వారు సుధాకర్, ఖాజీపేటకు చెందిన నల్లమారు నాగేష్, తూగుట్ల వెంకట సుబ్బయ్య ఉన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రొద్దుటూరు టూటౌన్ సీఐ ఇబ్రహీం పరారీలో ఉన్న నిందితులను సోమవారం అరెస్టు చేశారు. నిందితులను ఫస్ట్ ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించి జైలుకు పంపారు.

స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించండి

రాయచోటిటౌన్, జనవరి 8: స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించాలని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్‌కమల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ క్రిష్ణారావు ఆదేశాల మేరకు స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 60 మంది ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

- తహసీల్దార్‌కు ఆర్డీవో ఆదేశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ప్రొద్దుటూరు, జనవరి 8: కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై వుందని.. బొల్లవరంలోని సర్వేనెంబరు 506లోని ప్రభుత్వ భూమిలో వున్న ఆక్రమణలు సర్వేచేసి మార్కింగ్ ఇవ్వాలని ఆర్డీవో శ్రీనివాసులు తహసీల్దారు నజీర్ అహ్మద్‌ను ఆదేశించారు. సోమవారం ఆయన ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆర్డీవో తహసీల్దారు నజీర్‌అహ్మద్‌తో చర్చించారు.

జనవరి 2న ఆంధ్రజ్యోతి దినపత్రికలో వచ్చిన 'కళ్లెదుటే కబ్జా' అనే కథనానికి ఆర్డీవో స్పందించారు. ఆ భూమి రికార్డులు పరిశీలించాలని బొల్లవరం సర్వేయర్‌ను పిలిపించి చెప్పారు. ఆర్‌హెచ్, ఈసీ రికార్డులను పరిశీలించి అందులో ప్రవేటు వ్యక్తుల పేర్లు వున్నాయా లేదా పరిశీలించాలన్నారు. లేదంటే ఆభూమిని పూర్తిగా సర్వేచేసి హద్దులను పాతి.. అందులో ఏమేమి ఆక్రమిత కట్టడాలు ఉన్నాయో వారి వివరాలతో సహా నివేదిక ఇవ్వాలన్నారు. రెవెన్యూ రికార్డుల మేరకు అది ఏడబ్యూలాండ్(ప్రభుత్వ) వున్నప్పుడు దాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రభుత్వ భూమి అని రికార్డుల ప్రకారం తేలితే చర్యలు తీసుకుంటామన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

రైల్వేకోడూరు, జనవరి 8: పట్టణంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ టి.రెడ్డప్ప, వ్యవసాయాధికారి బాలగంగాధర్‌లు మాట్లాడుతూ వెంకటసత్యనారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణంలో రూ.8,56,300, విలువ చేసే ఎరువులను, విశ్వేశ్వర ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణంలో రూ.1,75,950 విలువ చేసే ఎరువులకు సంబంధించి స్టాకు రిజిస్టరులో అప్‌డేట్ చేయనందున నిలుపుదల చేస్తూ నోటీస్ జారీ చేశామన్నారు. అనుమతి లేనివాని విక్రయించినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో రైల్వేకోడూరు వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ గేమ్స్‌తో అప్పులపాలై.. వివాహిత ఆత్మహత్య


రేష్మ మృతదేహం

పులివెందుల టౌన్, జనవరి 8: ఆన్‌లైన్ గేమ్స్ ఆడి రెండు లక్షల రూపాయలు అప్పు చేసిన ఓ వివాహిత... భర్తకు తెలిస్తే గొడవలు అవుతాయనే భయంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పులివెందులలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే... పులివెందులలోని హరిప్రియ గ్యాస్ వీధిలో నివసిస్తున్న షేక్ రేష్మ అనే వివాహిత సోమవారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ప్రొద్దుటూరు పెన్నానగర్‌కు చెందిన రేష్మను దాదాపు నాలుగేళ్ల క్రితం పులివెందులకు చెందిన మహమ్మద్ ఇసాక్‌కి ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒకటిన్నర సంవత్సరం పాప ఉంది. ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్న రేష్మ రెండు లక్షల రూపాయలు ఆమె చెల్లెలు షమీన దగ్గర తీసుకుంది. ఈ విషయం భర్తకు తెలుస్తుందన్న భయంతోనే ఉరి వేసుకుంది. ఈ విషయం గురించి సంఘటన స్థలంలో నా బంగారు అమ్మి డబ్బులు కట్టు అని రాసిన లెటర్ లభించిందని పోలీసులు తెలిపారు. లెటర్ ఆధారంగా రేష్మ తల్లి మహబూబ్ జాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆత్మహత్యా.. హత్యా!

రేష్మ నిజంగా ఆత్మహత్య చేసుకుందా... లేక హత్యకు గురైందా అని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంట్లో ఉండే రేష్మ ఆన్‌లైన్ గేమ్స్‌లో రూ.2లక్షలు పోగొట్టుకొని ఆత్మహత్య చేసుకుందా.. అనే అనుమానం వ్యక్తమవుతోంది. బంగారు అమ్మి రూ.2లక్షలు కట్టమని లెటర్ రాసిందంటే.. అంత సొమ్ము ఉన్నప్పుడు ఆ డబ్బును కట్టే స్థోమత ఉండి కూడా ఉరి వేసుకొని ఉంటుందా అని, కనీసం విషయం తల్లికైనా చెప్పి ఉంటుంది కదా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. హత్యను ఆత్మహత్యగా మార్చడానికి, కేవలం విషయం తప్పుదోవ పట్టించడానికి ఆన్‌లైన్ గేమ్స్ అప్పులని సాకులు పెట్టినట్లు, రాజకీయబలంతో మృతురాలి కుటుంబ సభ్యుల నోరు మూయించి ఉండవచ్చు అని కూడా అనుమానాలు కలుగుతున్నాయి. అది కాకుండా రేష్మ గర్భవతి అని స్థానికులు చర్చించుకుంటున్నట్లు తెలిసింది.

ప్రజాక్షేమం కోసం టీడీపీని గెలిపించండి: పుత్తా




చెన్నూరు: టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారితో పుత్తా నరసింహారెడ్డి... వేంపల్లె: టీడీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న బీటెక్ రవి

చెన్నూరు, జనవరి 8: ప్రజాక్షేమం కోసం టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం చెన్నూరు మైనార్టీ కాలనీలో మైనార్టీ జిల్లా నేత షబ్బీర్‌హుసేన్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు బాబు గ్యారంటీలో భాగంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబు సీఎం అయితేనే మళ్లీ ఈ పథకాలన్నీ ప్రజల ముంగిటకు వస్తాయన్నారు. అందుకే టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు షబ్బీర్ హుస్సేన్, మండల కన్వీనరు కె.విజయభస్కరెడ్డ, జిల్లా కారదర్శి మంజూరు అహ్మద్, నియోజకవర్గ కన్వీనరు ఖాజా హుసేన్, మాజీ ఎంపీటీసీ గౌస్‌పీర్, టీడీపీ సీనియర్ నేతలు అల్లాబకాష్, షఫీ అహ్మద్, నూ రుల్లా, సాదిక్ ఆలీ, జిలానీ, జాఫర్, హనీఫ్, షబ్బీర్, రంతుల్లా, మైనార్టీసెల్ జిల్లాఅధ్యక్షుడు ఖారద్‌బాషా, గ్రంధాలయ మాజీ ఛైర్మన్ రామకోటిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలుస్తాం: పుత్తా

వల్లూరు, జనవరి 8 : రాష్ట్రంలో సుస్థిర పాలన టీడీపీకే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో తాను కమలాపురం నియోజకవర్గంలో 30 వేల పైచిలుకు మెజార్టీతో గెలుస్తానని టీడీపీ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన వల్లూరులోని గణేష్ పురం సమీపంలో పార్టీ కార్యాలయాన్ని కార్యకర్తల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిర పాలన టీడీపీకే సాధ్యమన్నారు. ఇప్పటికే కడప జిల్లాలో అత్యధిక మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోబోతున్నామన్నారు. బాబుతో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ఏ గ్రామానికి వెళ్లినా పలు కుటుంబాలు టీడీపీలోకి స్వచ్ఛంగా వస్తున్నాయన్నారు. వైసీపీ అబద్ధాల కోరు పార్టీని అన్నారు. ఇప్పటికే టీడీపీ వైపు చాలా మంది వైసీపీ నాయకలు వస్తున్నాని, వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు మన రాష్ట్రంలో చిన్నాభిన్నమయ్యాయన్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు ఏమీ చేయలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి వారికి సబ్సిడీ ద్వారా వాహనాలతో పాటు వివిధ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనన్నారు. తాము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు దరి చేరుస్తామన్నారు. అనంతనం ఆయన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుత్తా లక్ష్మీరెడ్డి, వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు రామసుబ్బారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, అబ్దుల్ రసూల్, ఓబులేసుయాదవ్, బీసీ నాయకులు ఓబులేసు యాదవ్ పాల్గొన్నారు.

బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరిక

పులివెందుల టౌన్, జనవరి 8: పట్టణంలోని జయమ్మ కాలనీకి చెందిన 30 మంది యువకులు సోమవారం పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్ టీడీపీదే అన్నారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

అజయ్, హరీష్, కుమార్, శివ, బాష, హర్ష, పవన్, రియాజ్, ఆకాష్, ప్రకాష్, రమణ, మధు, కుళాయి బాష, రెడ్డయ్య, చరణ్, విష్ణు, గురుతేజ, పృథ్వి, నవీన్, అజయ్, అంజి, బాష తదితర యువకులు పార్టీలో చేరగా బీటెక్ రవి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారుమాట్లాడుతూ పులివెందులలో టీడీపీ గెలుపునకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు త్వరలో విముక్తి

● టీడీపీ కడప ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి



కడప: కార్యక్రమంలో మాట్లాడుతున్న మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: రాష్ట్ర ప్రజలకు త్వరలో రాక్షసపాలన నుంచి విముక్తి కలుగుతుందని టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్. మాధవీరెడ్డి, జనసేన జిల్లా కన్వీనరు సుంకర శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కడప నగరం 15వ డివిజన్ శివానందపురం నుంచి పవన్‌కళ్యాణ్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కనపత్రాలను అందించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో బడుగు,బలహీన వర్గాలతో పాటు కాపు, అగ్రకులాలు కూడా సర్వనాశనం అయ్యాయని విమర్శించారు. టీడీపీ నాయకులు వేణుగోపాలఖరెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, ప్రసాద్, రెడ్డయ్య, రాయుడు, సురేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

వేంపల్లె, జనవరి 8: మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సమక్షంలో తాళ్లపల్లెలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. తాళ్లపల్లెకు చెందిన రాజేష్, మైకేల్, రామ్ పుల్లారెడ్డి తదితర పలు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి టీడీపీ కండువా వేసి ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉదని, టీడీపికి రాబోవు రోజుల్లో పెద్దఎత్తున వలసలు ఉంటటాయని బీటెక్ రవి తెలిపారు.

మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం

వేంపల్లె, జనవరి 8: మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ వైపు మహిళలుచూస్తున్నారని, కాంగ్రెస్ అమలు చేసే పథకాలు రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయనస్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ ఆధ్వర్యంలో తులసిరెడ్డి సమక్షంలో పలువురు మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మహిళా రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారత కోసం కాంగ్రెస్ చేసిందన్నారు. 1975లోనే అంగన్వాడీ వ్యవస్థను ప్రారంభించిందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా పథకాన్ని, పావలావడ్డీ, సున్నా వడ్డీ, శ్రీనిధి పథకాలను ప్రవేశపెట్టి మహిళలను మహారాణులుగా చేసిందన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కడప నగరానికి చెందిన రమాదేవి, రుక్మిణి, వి.లక్ష్మి, డి.లక్ష్మి, సుకన్య, దివ్య, నాగరత్న, దేవిక, శాంతి, సుగుణ ఉన్నారు.

ఎస్మా ప్రయోగించే ముందు ఇచ్చిన హామీలు గుర్తులేవా?

● సమ్మె చట్టవిరుద్ధమైనది కాదన్న అంగన్వాడీలు



పులివెందులలో సమ్మెలో కూర్చున్న అంగన్వాడీలు

పులివెందుల రూరల్, జనవరి 8: ఎస్మా చట్టాన్ని ప్రయోగించే ముందు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు గుర్తులేవా అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అంగన్వాడీలు సూటిగా ప్రశ్నించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మెను శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగించారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పిస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇచ్చారన్నారు. ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టి మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న హామీలు మాత్రం నెరవేర్చలేదన్నారు. ఇక చేసేది లేక రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు సమ్మె చేపట్టామన్నారు. సమ్మె చేస్తున్న మొదట్లో ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు, బెదిరింపులకు దిగారు, బలవంతంగా సెంటర్ల తాళాలు పగులగొట్టి సచివాలయ సిబ్బందిని కూర్చోబెట్టారు, కొత్త యూనియన్ ఏర్పాటుచేశారు, పోలీసులతో నోటీసులు ఇప్పించారు అయినా గాని తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చామన్నారు. ఇపుడు ఎస్మా అంటూ చట్టాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. తాము చేస్తున్న సమ్మె చట్ట విరుద్ధమైనది కాదన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా అంగన్వాడీలకు గ్రాట్యుటీ వర్తింపజేయాలని సూచించిందన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు.

ఎస్మా ప్రతుల దహనం

వేంపల్లె, జనవరి 8: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను కొనసాగిస్తున్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల సమ్మెను ఆపేందుకు జారీ చేసిన ఎస్మా జీఓ కాపీలను సోమవారం అంగన్వాడీలు ఉద్యోగులు దగ్ధం చేశారు. ప్రభుత్వం ఇలాంటి జీఓలను జారీ చేయడం శోచనీయమని అసంతృప్తి వెలిబుచ్చారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ తదితర సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఎస్మా ప్రయోగం దారుణం: సీఐటీయూ

కడప (నాగరాజుపేట), జనవరి 8 : అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన రిలే దీక్షల్లో ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలంటూ గత 28 రోజుల నుంచి సమ్మె, మూడు రోజుల నుంచి రిలేదీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించ క పోవడం దారుణమన్నారు. ఎండావాన అని కూడా లెక్కచేయకుండా స మ్మె చేస్తున్నా జగన్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. కక్ష సాధింపు చర్యలతో అంగన్వాడీలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎస్మా చట్టం అనేది పర్మినెంటు అయిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించి తక్షణం రూ.26వేలు కనీస వేతనం పెంచి 11 డిమాండ్లు నెరవేర్చాలని కోరారు.

రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం: ఎమ్మెల్సీ



బాబు ష్యూరిటీ కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్రయ్య, అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: ఆంధ్రప్రదేశ్‌కు అనుభవం ఉన్న చంద్రబాబు పరిపాలన ఎంతో అవసరమని రాష్ట్రం అన్ని విధాలుగా బాగుపడాలంటే చంద్రబాబును గెలిపించాలని ఎమ్మెల్సీ రామచంద్రయ్య, టీడీపీ సీనియర్ నాయకులు అమీర్‌బాబు, అలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి కోరారు. సోమవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ జిల్లా ధికార ప్రతినిధి ఆ మూరి బాలదాసు, టీడీపీ నాయకులు కొండాసుబ్బయ్య, లింగాల శివశంకరరెడ్డి, జయరామరెడ్డి, కోవెలకుంట్ల శ్రీనివాసులు, పిచ్చయ్య, మేకల వెంకటేశ్‌యాదవ్, చలపతి, హరినాథరెడ్డి, వీరభద్రయ్యతో పాటు బీదోళ్ల స్వర్ణలత, నిర్మల, దేవి పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు పూర్వ వైభవం ఖాయం'



యువతను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి

కడప(కలెక్టరేట్), జనవరి 8: కాంగ్రెస్ పార్టీకీ పూర్వ వైభవం ఖాయమని మాసాపేట యువత పేర్కొన్నారు. సోమవారం మాసాపేటకు చెందిన యువత రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య చొరవతో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విష్ణుప్రీతం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకీ పూర్వ వైభవ ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో అరుణ్ కుమార్, రాజా, వీర, శివ, విశ్వ, వినయ్, నరసంహ, శ్రీను, వంశీ, దీవెన్, అమీర్, సుబ్బమ్మ, నవరమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నేతలు లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు మధురెడ్డి, సుబ్బారెడ్డి, పాలగిరి శివ, లావణ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వారికి చేతులెలా వచ్చాయో..?

● వృద్ధురాలిని నడిరోడ్డుపై వదలిన వైనం



శ్రీకృష్ణదేవరాయ కాలనీలో ఉన్న వృద్ధురాలు

కడప (క్రైం), జనవరి 8: కని, నవ మాసాలు మోసిన తల్లి .. మనవళ్లు, మనవరాళ్ల అలనా పాలనా చూసిన ఆ వృద్ధురాలికి పిడికెడు మెతుకులు కరువయ్యాయి. అయినవారు కాసింత కనికరం లేకుండా నడిరోడ్డుపై రాత్రి వదిలేసి వెళ్లిపోయారు. కడప నగరం శ్రీకృష్ణదేవరాయ కాలనీలోని రోడ్డుపై నడవలేని స్థితిలో ఉన్న ఆ వృద్ధురాలికి నీరు, భోజనాన్ని స్థానికులు పెట్టారు.

'వేంపల్లె మండలంలో ఎలాంటి అవినీతి జరగలేదు'

వేంపల్లె, జనవరి 8: వేంపల్లె మండలంలో ఎలాంటి అవినీతి జరగలేదని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిడ్డంగివారిపల్లె చెరువుకు సంబంధించి ఇప్పటి వరకు రూ.70 నుంచి రూ.80కోట్ల పనులు మాత్రమే జరిగాయని, కానీ రూ.100కోట్ల అవినీతి జరిగిందని బీటెక్ రవి అనడం దారుణమన్నారు. ఫారెస్టు క్లియరెన్స్ రాక గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ పనులు జరగలేదని గుర్తుచేశారు.

అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

సీకేదిన్నె, జనవరి 8: మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి తెలిపారు. మండలంలోని ఇందిరానగర్-1 బీసీఏ అంగన్వాడీ కార్యకర్త, ఆర్‌ఎల్‌వై కాలనీ మినీ వర్కర్ ఎస్టీకి, అంగడివీధి-1కు బీసీసీ, లింగారెడ్డిపల్లెలో ఓసీ అంగన్వాడీ హెల్పర్లు పోస్టులకు ఈనెల 11లోగా దరఖాస్తు చేసుకోవాలని అంగన్వాడీ వర్కర్‌కు 10వ తరగతి, హెల్పర్‌కు 7వ తరగతి విద్యార్హత నిర్ణయించడం జరిగిందని, ఈనెల 20న ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

టీడీఎస్ సమన్వయకర్తగా క్రిష్ణారెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: వైవీయూ అకడమిక్ కంప్యూటేషనల్ డేటాసైన్స్ విభాగ కోఆర్డినేటరుగా ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసరు కె.క్రిష్ణా రెడ్డి నియమించారు. సోమవారం సాయంత్రం ఆయనకు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ప్రొఫెసరు వైపీ వెంకటసుబ్బయ్య నియామక ఉత్తర్వులు అందించారు. ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి భౌతికశాస్త్ర హెచ్‌ఓడీగా ఉన్నారు. ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే ఆందోళన ఉధృతం

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ హెచ్చరించారు. సోమవారం కడప కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకుంది. జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర అధ్యక్షతన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, ఎర్రగుంట్ల, బద్వేలు, కడప కార్పోరేషన్ నుంచి వందలాది మంది కార్మికులు కలెక్టరేట్ వద్దకు చేరుకుని తమ నిరసన తెలుపుతున్నారన్నారు. జిల్లా కోశాధికారి గోపి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు విజయకుమార్, జమ్మలమడుగు దాసు, శేకర్, నాగన్న, శివ, ప్రొద్దుటూరు సాల్మన్, చంటి, రాఘవ, గురమ్మ, నీతు, శాంతి, బద్వేలు శివ, శ్యాం, నాగేంద్ర, హరి, కడప రవి, శ్రీరామ్, కిరణ్, ప్రకాశ్, రమేష్, ఆనంద్, దస్తగిరమ్మ, నాగ రాజు ధరణిపాల్గొన్నారు. ఈ సమ్మెకు సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

దళితులు, గిరిజనులపై దాడులకు అడ్డుకట్టవేయండి

● ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య

కడప (క ల్చరల్), జనవరి 8 : రాష్ట్రంలో గత నాలుగున్నర సంవత్సరాల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీ ఎమ్మార్పీఎస్)రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ కమిటీ పిలుపు మేరకు ధర్నా చేపట్టారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరైన ఆయన మాట్లాడారు. పులివెందులలో దళిత మహిళను హత్య చేసినప్పటికీ దోషులను ఇంత వరకు శిక్షించకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల్లో కూడా దళితులు, గిరిజనులపై దాడులు, హత్యలు జరుగుతున్నా ఏ మాత్రం స్పందించకుండా పాలన సాగిస్తున్నారని నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అవినీతి రొంపిలో కొట్టుమిట్టాడుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడేలా రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, బీసీ గంగులు, లక్ష్మీనాథ్, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో రాష్ట్రం అంధకారమయం

పులివెందుల టౌన్, జనవరి 8: వైసీపీ హయాంలో రాష్ట్రం అంధకారమయం అయిందని టీడీపీ నేతలు విజయ్‌కుమార్‌రెడ్డి, రవితేజరెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తున్నామంటూ ఎడాపెడా పన్నులు బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతున్నారన్నారు. కార్పొరేషన్లు నిధులు ఇవ్వకపోవడంతో స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని కోరారు.

సాయిబాబా విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, 46వ డివిజను కార్పొరేటరు శ్రీదేవి, వైస్ ఛైర్మన్ సాయిసుధీర్



సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్యం చేస్తున్న విద్యార్థులు

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: కడప నగరం అక్కాయపల్లె సాయిబాబా పాఠశాలలో సోమవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సంక్రాంతి రోజు గంగిరెద్దుల హరిదాసు సందడి, భోగిపండ్ల గొప్పదనం విద్యార్థులకు తెలిపారు. పల్లెప్రజల ఆనందోత్సాహాలతో మూడురోజులపాటు జరుపుకునే పండుగ సంక్రాంతి అన, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 46 వడివిజను కార్పొరేటరు శ్రీదేవి మాట్లాడుతూ రైతులు పండుగ చాలా సంతోషంగా జరుపుకుంటారన్నారు. విద్యాసంస్థల వైస్‌ఛైర్మన్ ఎంవీ సాయిసుధీర్ కుమారరెడ్డి మాట్లాడుతూ జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'గురుకుల్ విద్యాపీఠ్'లో ముందస్తు సంక్రాంతి



కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 8: కడప నగరం గురుకుల్ విద్యాపీఠ్ స్కూలులో సోమవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సాంప్రదాయం ప్రకారంగా పొంగల్‌ను సిద్ధపరిచి ప్రసాదంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు పంచిపెట్టారు. విద్యార్థులు హరిదాసుల వేషంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులను ప్రోత్సహిస్తూ భవిష్యత్తుకాలంలో సాంప్రదాయ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. పాఠశాల ఛైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టరు మీరాకుమారి, సీఈఓ ఎఎల్ వివేకానంద, పల్లవి, పాఠశాల ప్రిన్సిపల్ మణిచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసంహ, క్యాంపస్ ఇన్‌చార్జ్ సర్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పలువురు టీడీపీలో చేరిక



మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వారు

జమ్మలమడుగు, జనవరి 9: జమ్మలమడుగు నియోజకవర్గంలో పలువురు టీడీపీలో చేరిపోతున్నారు.కాగా సోమవారం జమ్మలమడుగు మండలంలోని బొమ్మేపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని భీమరాయునికొట్టాలుకు చెందిన పది కుటుంబాలవారు టీడీపీ కండువా కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణ, చంద్రపుళిరెడ్డి, రాంబాబు నాయక్, గోపాల్‌నాయక్, వెంకటరమణ, రాముడునాయక్, తదితరులు చేరారు. వారి వెంట బొమ్మేపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, చౌరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ జిమ్మిక్కులు రాష్ట్ర ప్రజలు గుర్తించారు : ప్రవీణ్‌రెడ్డి



పాత ఆటోనగర్ ప్రచారంలో పాల్గొన్న ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు , జనవరి 8 : వైసీపీ జిమ్మిక్కులను రాష్ట్ర ప్రజలు గుర్తించారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లింగాపురం పాత ఆటో నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి , పొట్టిపాటి గంగాధర్, తమ్మిశెట్టి శ్రీను, కరీముల్లా, మధు, పర్లపాడు చంద్ర మీనాపురం రామ్మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో భవిష్యత్తు టీడీపీదే

ప్రొద్దుటూరు జనవరి 8 : రాష్ట్రంలో భవిష్యత్తు టీడీపీదేనని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి పేర్కొన్నారు. సోమవారం డీఎస్‌సీఎస్‌ఆర్ కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి సోదరిహరితారెడ్డి, మాజీ కౌన్సిలర్లు నూర్జహాన్, సూర్యనారాయణరెడ్డి, మస్తాన్,రసూల్,ఇస్మాయిల్ జాఫర్, తాటి శీను, మార్తల ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు



బాలకృష్ణకు జ్ఞాపికను బహూకరిస్తున్న నందమూరి యువసేవా సమితి నాయకులు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 8 : టీడీపీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నట్లు నందమూరి యువసేవా సమితి నాయకులు తెలిపారు. దివంగత ఎన్టీఆర్ శతజయంతి నాయకులు ఘనంగా నిర్వహించిన సమితి నాయకులు హిందూపురంలో బాలకృష్ణను కలసి జ్ఞాపికను అందించారు. అనంతపురం ఎన్‌బీకే హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో బాలకృష్ణను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నందమూరి యువసేవా సమితి కార్యదర్శులు కుండా నాగరాజు, శేఖర్ యాదవ్, తాటి సుధాకర్ యాదవ్, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రప్ప, సీబీఎన్ ఆర్మీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటసుబ్బయ్య, గోమేధికం సుదర్శన్, సిద్ధయ్య, రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైకో ప్రభుత్వాన్ని సాగనంపండి : రోశన్న



టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బొజ్జ రోశన్న

పోరుమామిళ్ల, జనవరి 8 : అరాచక సైకో పాలన సాగనంపి ప్రజా పరిపాలన అందించే సైకిలుకు స్వాగతం పలకాలని బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్‌బొజ్జా రోశన్న అన్నారు. సోమవారం టీడీపీ మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు సీతా వెంకటసుబ్బయ్య, ఇమాం హుసేన్, సీతాబాలాజీ, మాజీ ఎంపీటీసీ శెట్టెం ప్రతాప్,అతికారి రాజా, గురుప్రసాద్, రంతుల్లా, కరీముల్లా, ఎస్‌ఎంబాషా, కరీముల్లా, గోపాల్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

పోరుమామిళ్ల, జనవరి 8: చంద్రబాబుతోనే రాష్టం అభివృద్ధి చెందుతుందని బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న సతీమణి అరుణ రాజీ అన్నారు. సోమవారం ఆమె మండలంలోని గిరినగర్ కాలనీ, 6, 7 వీధుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హబీబున్నీసా, షరీఫ్, ప్రొఫెసరు బాషా పాల్గొన్నారు.

రాజుపాలెంలో బాబుష్యూరిటీ- భవిష్యత్తుగ్యారెంటీ



రాజుపాలెంలో బాబు ష్యూరిటీ పథకాలను వివరిస్తున్న టీడీపీ నాయకులు

బద్వేలు, జనవరి8 : మండలంలోని రాజుపాళెం గ్రామంలో సోమవారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో.జి.వి. సుబ్బారెడ్డి, మహేశ్వరరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్మాతో అంగన్వాడీల ఉద్యమాన్ని అణచలేరు

వర్షంలోనూ ఆగని నిరసన ● జీవో ప్రతులను కాల్చిన అంగన్వాడీలు

ప్రొద్దుటూరు జనవరి 8 : ఎస్మాలాంటి చట్టలను ప్రయోగించి అంగన్వాడీల ఉద్యమాన్ని అణచలేరని సీఐటీయూ కార్యదర్శిసత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో అంగన్వాడీలు మోకాళ్లమీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సత్యం మాట్లాడుతూ సోమవారం సాయంత్రంలోపు విధుల్లో చేరాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. 28 రోజులుగా చేస్తున్న సమ్మెతో ప్రభుత్వం డిమాండ్లను ఏమీ నెరవేర్చకుండా నిర్బంధను ప్రయోగిస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నేతలు సుబ్బలక్ష్మి, రాణి,పద్మ, విజయ, సువార్తమ్మ, గురదేవి.శివమ్మ, సునీత పాల్గొన్నారు. ఈసమ్మెకు బీజేపీ నాయకుడు కొవ్వూరు బాలచంద్రారెడ్డి మద్దతు పలికారు.

జమ్మలమడుగు..: జగన్‌మోహన్‌రెడ్డి పాలన మొత్తం దోపిడీ, దొంగల రాజ్యమని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఏఐటీయూసీ, కాంగ్రెస్ నాయకులు ఘాటుగా విమర్శించారు. జమ్మలమడుగులో అంగన్వాడీల సమ్మె సోమవారం నాటికి 28వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ మంచాల పుష్పరాజ్, ఏఐటీయూసీ నాయకులు విజయ్, సీఐటీయూ నాయకులు ఓబులేసు, సీపీఐ కార్యదర్శి ప్రసాద్, అంగన్వాడీ అసోసియేషన్ నాయకులు కుళాయమ్మ, నరసమ్మ, భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవిపాల్గొన్నారు.

కొండాపురం..: తమపై ప్రభుత్వం ఎస్మాచట్టం ప్రయోగించిన జీవో నెంబరు 2ను కాల్చివేసి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు 28 వ రోజు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జీతాలు పెంచి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు తారాదేవి,జ్యోతి,పద్మ,స్వర్ణకుమారి, వెంకట సుబ్బమ్మ,వరలక్ష్మి,శిరీష, శివపార్వతి,విజయలక్ష్మి,రామతులసి,తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు..: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె సోమవారానికి 28వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమపై ఎస్మా చట్టం ప్రయోగించినా భయపడేదిలేదంటూ జీవో కాపీలను దహనం చేశారు.కాగా సోమవారం దీక్షలో పుల్లమ్మ, శివజ్యోతి, అనిత, నాగలక్ష్మి, శేషమ్మ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, శ్రీరాములు, ఏవీ శివరాం, షావలి, షరీఫ్, జహంగీర్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు (మైదుకూరు)..: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేపట్టి సోమవారం నాటికి 28 రోజులు అయింది. ఈ సందర్భంగా దువ్వూరులో 28 సంఖ్య ఆకారంలో అంగన్వాడీ కార్యకర్తలు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

చాపాడు..: తహసీల్దారు కార్యాలయం ఎదురుగా సోమవారం ఎస్మా ప్రతులకు నిప్పు పెట్టి అంగన్వాడీ కార్యకర్తలు కాల్చివేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో.2ను వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. సమస్యలు పరిష్కారం చేసే వరకు ధర్నా కొనసాగిస్తామన్నారు.



దువ్వూరులో 28 సంఖ్య ఆకారంలో అంగన్వాడీల నిరసన

ఎర్రగుంట్ల..: వర్షం వస్తున్నా అంగన్వాడీలు సోమవారం ధర్నా నిర్వహించారు. 28వ రోజుకు చేరిన ఈ ధర్నా ఉదయం నుంచి సాయంత్రం వరకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు. ధర్నా చేస్తున్న సమయంలో స్వల్పంగా వర్షం వచ్చినప్పటికీ కదలకూండా అలాగే కూర్చుని తమ నిరసనను తెలియజేవారు.

బద్వేలు రూరల్..: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేనపట్టిన కార్యక్రమంలోభాగంగా సోమవారం నల్లబెలూన్లతో పట్టణంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకురాలు సుభాషిణి హుసేనమ్మలు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు ఆగవన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు సత్యవతి, కళావతి, రాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: పోరుమామిళ్ల తహసీల్దారు కార్యాలయ ఆవరణంలో 28 రోజులుగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారు. సోమవారం నల్లబెలూన్లతో ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర సర్కిల్‌లో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్, చిన్నయ్య, ఓబులాపురం విజయమ్మ, మేరీ వినోద, దస్తగిరమ్మ,. అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.



పోరుమామిళ్లలో నల్లబెలూన్లతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు











రేపు కృష్ణాలయంలో ముగ్గుల పోటీలు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 8 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీకృష్ణాలయంలో 10న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కృష్ణాలయం అధ్యక్షుడు చల్లా రాజగోపాల్, కార్యదర్శి గండి ఆంజనేయులు యాదవ్ తెలిపారు. విజేతలకు బహుమతులతోపాటు శ్రీకృష్ణుని ప్రతిమను అందిస్తామని, పోటీల్లో పాల్గొనేవారు ఒకరిని సహాయంగా తెచ్చుకోవచ్చునని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు 9700504134 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

శివాలయంలో రుద్ర హోమం...

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 8 : మాస శివరాత్రి సందర్భంగా శివాలయంలో బుధవారం ఉదయం 6 గంటలకు రుద్ర హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ శంకర్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం శివపార్వతుల కల్యాణం, గురువారం సాయంత్రం అమావాస్య సందర్భంగా స్వామివారిక భస్మహారతి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు పూజలలో పాల్గొనడానికి ఆలయంలో ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

వికలాంగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి

బద్వేలు, జనవరి8 : బద్వేలు పట్టణంలో దాదాపు 2వేల మంది పైబడి విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని, వారికి స్థలాలు ఇచ్చి 5లక్షలతో పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. సోమవారం వికలాంగ నాయకులతో కలిసి సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఈవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సీపీఐ జిల్లా సభ్యులు వెంకటరమణ, ఆకా చంద్రశేఖర్, ఎస్‌ఎ ఖాదర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

నల్లచట్టాలను రద్దు చేయాలి



ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

మైదుకూరు, జనవరి 8 : తరతరాలుగా అనుభవిస్తున్న భూములను సైతం కోల్పోయేవిధంగా భూ హక్కు చట్టం ఉందని, వెంటనే రద్దు చేయాలంటూ మైదుకూరులో సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. న్యాయవాదులు స్థానిక కోర్టుఆవరణం నుంచి రాయల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు న్యాయవాదులు బీయస్ శ్రీనివాసులు, దాసరిబాబు, నాగిరెడ్డి, ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు న్యాయవాదులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

ఖాజీపేట, జనవరి 8 : ఖాజీపేటలో వాసవీ మహిళా మండలి అధ్యక్షురాలు తాతా విజయలక్ష్మి ఆధ్వర్యంలో అయోధ్యరాముడు అక్షింతలు, కరపత్రాలు పంపిణీ చేశారు. సోమవారం ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య రామ ప్రతిష్ఠ సందర్భంగా ఆర్యవైశ్యులు కలిసికట్టుగా పుష్ప యాగం చేస్తున్నామని వారు అన్నారు.

సుందరయ్య కాలనీలోనే రేషన్ బియ్యం ఇవ్వాలి

మైదుకూరు, జనవరి 8 : తమకు రేషన్ బియ్యం సుందరయ్య కాలనీలోనే పంపిణీ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో స్థానికులు కాలనీ వద్ద ఆందోళన చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డుకు సుందరయ్యనగర్ ఉందని, ఇక్కడ దాదాపు 120 కుటుంబాలు జీవిస్తున్నా రేషన్ బియ్యం పంపిణీ వాహనం కాలనీకి రావడం లేదంటూ ఆందోళన చేశారు. దూరంగా ఉన్న శాంతినగర్, వెంకట సుబ్బయ్య కాలనీలకు వద్దకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటే ఇబ్బందులుగా ఉందన్నారు. ఈ మేరకు తహసీల్దారు అనురాధకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, బాలరాజు, లక్ష్మిదేవి, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పారిశుధ్య కార్మికులు

మైదుకూరు, జనవరి 8 : తమ సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు సోమవారం కూడా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట సుబ్బయ్య, కళ్యాణ్, చిన్న ఓబులేసు, ఆదినారాయణ, బండి రాజ, చెంద్రాయుడు, పాపారాయుడు, నాగయ్య తదితరులు పేర్కొన్నారు.

సహకార కమ్యూనిటీహాలు ప్రారంభం

బి.కోడూరు, జనవరి 8: బి.కోడూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కమ్యూనిటీ హాలును సోమవారం జిల్లా ఛైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.కోడూరు సహకార సంఘం పరపతి ద్వారా త్వరలో బంగారుపై రుణాలు ఇచ్చేందుకు కౌంటరు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నాబార్డు డీడీయం విజయ విహారి, ఆప్కాబ్ డీపీడీఎం వీరశేఖర్‌బాయి, డీసీసీ బ్యాంకు వైస్‌ఛైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, జడ్పీటీసీ దావీదు, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల వైస్ ఛైర్మన్‌మాధవరెడ్డి, సూపర్‌వైజరు నారాయణరెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, సంఘం డైరెక్టర్లు సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజరు ప్రతాప్‌రెడ్డి, సీఈవో గుర్విరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, వెంకట్రామయ్య, సంజీవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు కూచిపూడి నృత్యం నేర్చుకోవాలి



మాట్లాడుతున్న మంజుభార్గవి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 8 : విద్యార్థులు కూచిపూడి నృత్యం నేర్చుకోవాలని ప్రముఖ సినీ నటి మంజుభార్గవి తెలిపారు. సోమవారం వైఎంఆర్ కాలనీలోని నృత్యతరంగణి కళానిలయంలో విద్యార్థులకు ఇస్తున్న కూచిపూడి నృత్యం వర్క్‌షాప్‌ను సందర్శించారు. అనంతరంఆమె రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం, వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి కళాపీఠం ప్రిన్సిపాల్ రామలింగశాస్త్రి, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వసంత కిరణ్, నృత్య తరంగణి కళానిలయం నిర్వాహకుడు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో వ్యవసాయం నాశనం : లింగారెడ్డి



మాట్లాడుతున్న మల్లెల లింగారెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 8 : రాష్ట్రంలో జగన్ పరిపాలనలో వ్యవసాయ రంగం సర్వనాశనం అయిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి విమర్శించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రైతుల ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడో స్థానంలో నిలువగా, కౌలు రైతుల ఆత్మహత్యలలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. పంటల బీమా ప్రీమియం నాశనం చేశారని పేర్కొన్నారు. టీడీపీ పాలనలో 90 శాతం సబ్సిడీతో అమలు చేసిన డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, చంద్రబాబు పాలనలో ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణను నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 80 శాతం పూర్తి చేస్తే 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేక వైసీపీ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. చంద్రబాబు పట్టి సీమను నిర్మించి, కృష్ణా జలాల్లో మిగిలిన నీటిని రాయలసీమకు తరలించి రైతులకు మేలు చేశారన్నారు. కర్నాటక చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టు వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని తెలిసినా కేసుల భయంతో జగన్ నోరు మెదపడం లేదన్నారు. అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించడం వైసీపీ అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సిద్ధయ్య, బీసీ సెల్ కార్యదర్శి సుబ్బరాజు, తెలుగు యువత రాము నాయుడు పాల్గొన్నారు.

పుట్టా ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 80 కుటుంబాలు టీడీపీలో చేరిక



పుట్టా సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న వారు

బ్రహ్మంగారిమఠం, జనవరి 8: మండల కేంద్రంలోని నరసన్నపల్లె ఎస్సీ కాలనీలో వైసీపీ నుంచి 60 కుటుంబాలు టీడీపీఇన్‌చార్జ్ మాజీ టీటీడీ ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ చేరాయి. వారిలో నాగిపోగు గంగయ్య, సోమిరెడ్డిపల్లె చెంద్రాయుడుతో పాటు జయన్న, ఈశ్వరయ్య, పెద్దగురయ్య, మల్లి, చిన్నగురయ్య, నరసంహులు, విష్ణు, సిద్దు, సుధాకర్, జాఫర్, చింటు, మదన్, బ్రహ్మయ్యతో పాటు 60 కుటుంబాలు టీడీపీలో చేరారు. అలాగే బీసీ కాలనీ తొగట సామాజిక వర్గానికి చెందిన బండి నారాయణ, గంగారపు ఓబులేసు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు మొత్తం పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో 80కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, బి.మఠం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కుంచాల వివేకానందరెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు పెసల ఈశ్వర్‌రెడ్డి, చెన్నుపల్లె జయరామిరెడ్డి, అంకిరెడ్డిపల్లె రామసుబ్బారెడ్డి, మిల్లు శ్రీను, బాలనారాయణ, గంగయ్య, బీమానాయుడు, జయరామిరెడ్డి, వెంకటేశ్‌నాయుడు, లాజర్, దుగ్గిరెడ్డి, సుధాకర్, రామాంజనయులు, సర్పంచ్ నారాయణ, లాయర్ పట్టాభి, జయరాంనాయుడు, మేకల రమణయ్య, సన్నపూరి శ్రీను, భద్రి శివ, నాగరాజు, నాగచంద్రుడు, ఖాజీపేట అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు ఆర్థికసాయం : నరసన్నపల్లె ఎస్సీ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలైన సోమిరెడ్డిపల్లె ఓబులేసును పుట్టా పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.అలాగే కొత్తూరు గ్రామంలో అనారోగ్యంపాలై వైద్యసేవలు పొందుతున్న తిప్పన నారాయణను పుట్టా సుధాకర్‌యాదవ్ పరామర్శించారు.

ఉచిత పథకాలతో రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దయనీయం

● ప్రజాసేవ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉండేల మునిసుబ్బారెడ్డి

జమ్మలమడుగు, జనవరి 8: ప్రస్తుతం ఉచిత పథకాల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని, ఉచితాలతో రాష్ట్రానికి ముప్పు ఉందని ప్రజాసేవ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది ఉండేల మునిసుబ్బారెడ్డి విమర్శించారు. సోమవారం జమ్మలమడుగులోని పతంగే రామన్నరావు జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ప్రజాసేవ పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీకి ప్రజలు మంచి మెజార్టీతో అధికంగా ఎమ్మెల్యేలను గెలిపిస్తే ఆ ఎమ్మెల్యేలు రాయలసీమకు ఏమి చేశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, మైలవరం, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

'ఆరోగ్యశ్రీతో వైద్యం అందక ఇబ్బందుల్లో పేదలు'

జమ్మలమడుగు, జనవరి 8:రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా ఎక్కడా వైద్యం అందక పేద రోగులు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాముల బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. సోమవారం జమ్మలమడుగులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయడం డాక్టర్లు మానివేశారని, డబ్బులు అందక వారు కూడా చేతులెత్తేయడం, ఇది వైసీపీ ప్రభుత్వం పతనానికి దారితీసిందని అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మున్సిపల్ వర్కర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం సిగ్గుచేటన్నారు.

భవిత కేంద్రంలో సంక్రాంతి సంబరాలు



చిన్నారులకు భోగిపండ్లు వేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 8 : భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు భోగిపండ్లు వేసి ఆట వస్తువులను అందించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం నిర్వాహకురాలు సంగీత మాట్లాడుతూ చిన్నారులకు భోగిపండ్లు వేయడం అభినందనీయమన్నారు. ఆదరణ సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, శ్రీనివాసులు, మాధవ, నరసింహారెడ్డి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రెండో రోజూ ఆర్టీపీపీలో ధర్నా



ఎర్రగుంట్ల, జనవరి 8: ఏపీ జెన్‌కోలోని డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీలో పనిచేస్తున్న ఉద్యోగులకు 8వ తేదీ వస్తున్నా వేతనాలు అందకపోవడంతో రెండోరోజైన సోమవారం కూడా ఆర్టీపీపీ మెయిన్ గేటు వద్ద అన్ని ఉద్యోగ సంఘాలు ధర్నా చేపట్టాయి. ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు యాజమాన్యాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఎం.జగదీష్,వి.సుబ్బిరెడ్డి, రమణయ్య, మల్లేష్,శ్రీనివాసులు,వెంకటస్వామి, వెంకట రామి రెడ్డి, ఖాజా, రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వీరారెడ్డి, హరిఓబుల్‌రెడ్డి, మోహన్, నారాయణ అధికారులకు నోటీసులు ఇచ్చిన వారిలో ఉన్నారు.